**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TEL TEL 12230

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA






హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల శుక్రవారం 11 జులై 2025 పేజీలు : 6 వెల : 2.00


## నిమిషా ప్రియా కేసు భారత సుప్రీంకోర్టుకు చేరింది



కేరళకు చెందిన నర్సు నిమిషా ప్రియా యెమెన్ దేశంలో ఉరికంబం ఎక్కబోతున్నారు. ఆ దేశస్థుడైన తలాల్ అబ్దో మహదీని 2017లో హత్య చేసిన కారణంగా ఆమెను అక్కడి చట్టాల ప్రకారం ఉరిశిక్ష విధించబడింది.జూలై 16న ఆమెకు ఉరిశిక్ష అమలు చేయబోతున్నారు. అయితే, ప్రస్తుతం నిమిషా ప్రియా కేసు భారత సుప్రీంకోర్టుకు చేరింది. ఉరిశిక్షకు రెండు రోజుల ముందు అంటే, జూలై 14న అత్యవసరంగా పిటిషన్‌ను విచారించనుంది. ఉరిశిక్షను నిలిపివేయాలని దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించడానికి సుప్రీంకోర్టు గురువారం అంగీకరించింది.జూలై 16న జరగనున్న ఆమె ఉరిశిక్షపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని కోరుతూ సీనియర్ న్యాయవాది ఆర్ బసంత్ అత్యవసరంగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ సుధాన్షు ధులియా, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన బెంచ్ ముందు ఈ విషయం అత్యవసరంగా ప్రస్తావించబడింది. షరియా చట్టాల ప్రకారం, "బ్లడ్ మనీ" కింద బాధిత కుటుంబానికి పరిహారం చెల్లిస్తే, వారు క్షమాభిక్ష పెడితే నిమిషా ప్రియాను రక్షించవచ్చనే సమాచారం ఇప్పటికే సుప్రీంకోర్టుకు అందింది.దౌత్య మార్గాల ద్వారా ఆమె విడుదలపై చర్చలు జరపడానికి కేంద్రానికి దిశానిర్దేశం చేయాలని కోరుతూ "సేవ్ నిమిషా ప్రియ యాక్షన్ కౌన్సిల్" ఈ పిటిషన్ దాఖలు చేసింది. అయితే, ఆ వ్యక్తికి మరణశిక్ష ఎందుకు విధించారని జస్టిస్ ధులియా ప్రశ్నించారు. స్థానిక వ్యక్తి ఆమెను హింసించడం ప్రారంభించాడని, ఆమె అనుకోని పరిస్థితుల్లో చంపేశారని న్యాయవాది కోర్టుకు తెలిపారు. నిమిషా తన పాస్‌పోర్టు పొందేందుకు మెహదీకి మత్తు మందు ఇవ్వడం, అది విషమించడంతో అతను ప్రాణాలు కోల్పోయాడు."సేవ్ నిమిషా ప్రియ ఇంటర్నేషనల్ యాక్షన్ కౌన్సిల్" 2022లో హైకోర్టును ఆశ్రయించింది. "నిమిషా ప్రియ తరపున దౌత్యపరమైన జోక్యాలను సులభతరం చేయడంతో పాటు బాధితురాలి కుటుంబంతో చర్చలు జరపాలని, అక్కడి చట్టానికి అనుగుణంగా కాలపరిమితిలో బ్లడ్ మనీ చెల్లించడం ద్వారా ఆమె ప్రాణాలను కాపాడాలని" కేంద్రాన్ని వేడుకుంది. అయితే, ప్రియాను కాపాడటానికి బ్లడ్ మనీపై చర్చించమని కేంద్రానికి ఆదేశం ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. అయితే, ఆమె శిక్షకు వ్యతిరేకంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరింది.

## పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి



**-డిప్యూటీ తహసిల్దార్ కు జర్నలిస్టుల వినతి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పాత్రికేయులకు ఇండ్ల పట్టాలు , ఇచ్చినప్పటికిని , ఇండ్ల స్థలాలు చూపించడంలో రెవెన్యూ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ కుర్షిత్ పాషా , కొరుటూరి ఉపేందర్ లు అన్నారు. గురువారం రోజు ఆలేరు రహదారి బంగ్లాలో జరిగిన ప్రెస్ క్లబ్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు. స్థానికంగా పనిచేస్తున్న జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలతో పాటు , ఇందిరమ్మ ఇళ్లను నిర్మింపజేసి ఇవ్వాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఈ విషయంపై , దృష్టి సారించి పాత్రికేయులకు న్యాయం చేయాలని కోరారు. జర్నలిస్టులపై రోజురోజుకు జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టాలని , దాడి చేసిన వారిపై చట్ట పకారం చర్యలు తీసు కోవాలన్నారు. ఈ సమావేశం అనంతరం స్థానిక డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ నాయకులు తోట మల్లయ్య , ముల్లెక్కల రవికుమార్ , వంగరి శివకుమార్ , చింతకింది వెంకటేష్ , మహమ్మద్ జహంగీర్ , సిరిగిరి స్వామి , మంచన మల్లేశం , బోడ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడని
## తల్లితో కలిసి తండ్రిని చంపిన కూతురు




అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నడాని తల్లితో కలిసి తండ్రిని చంపేసింది కూతురు. అనంతరం చెరువులో పడేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వడ్లూరి లింగం, శారద దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. లింగం పాతబస్తీలోని ఓ అపార్టుమెంట్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తుండగా, శారద జీహెచ్ఎంసీలో స్వీపర్‌గా పనిచేస్తున్నది. పెద్ద కూతురు మనీషాకు వివాహం చేశారు. అయితే ఆమె తన భర్త స్నేహితుడు మహ్మద్ జావీద్‌తో ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారితీసింది. విషయం తెలుసుకున్న భర్త ఆమెను వదిలేశాడు. దీంతో అప్పటి నుంచి ప్రియుడితో కలిసి మౌలాలీలో ఉంటున్నది. అయితే వీరి అక్రమసంబంధాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన తండ్రి.. పలుమార్లు కూతురిని మందలించాడు. ఇదే విషయాన్ని తన తల్లి శారద దృష్టికి తీసుకెళ్లింది.దీంతో అతని అడ్డు తొలగించుకుంటే వారి జీవితం సాఫీగా సాగుతుందని భావించిన తల్లీకూతుళు .. జావీద్‌తో కలిసి లింగంను హత్య చేసేందుకు ప్లాన్ చేశారు. పథకం ప్రకారం జూలై 5న తండ్రి తాగే కల్లులో నిద్రమాత్రలు కలిపారు. దానిని తాగిన లింగం నిద్రలోకి జారుకున్నారు. అనంతరం ముగ్గురూ కలిసి అతని ముఖంపై మెత్త ఉంచి ఊపిరాడకుండా చేశారు. అయితే మరణించకపోవడంతో ఛాతీపై బలంగా పిడిగుద్దులు బలంగా గుద్ది, తాడుతో మెడకు ఉరి బిగించి హత్య చేశారు. చనిపోయాడని నిర్ధరించుకున్న తర్వాత ముగ్గురూ కలిసి సెకండ్ షో సినిమాకు వెళ్లారు.అర్ధరాత్రి ఇంటికి తిరిగివచ్చి ఓ క్యాబ్ మాట్లాడుకుని మృతదేహాన్ని తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. అయితే క్యాబ్ డ్రైవర్ కు అనుమానం రావడంతో కల్లు తాగి మత్తులో ఉన్నాడని అతనికి చెప్పి నమ్మించారు. కారులో ఎదులాబాద్ తీసుకెళ్లి అక్కడి చెరువులో మృతదేహాన్ని పడేశారు. జూలై 7న చెరువులో మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఇందులో భాగంగా సీసీ కెమెరాల ఫుటేజీలు పరిశీలించగా క్యాబ్‌లో మృతదేహాన్ని తరలించినట్లు గుర్తించారు. అనంతరం క్యాబ్ డ్రైవర్‌ను విచారించగా.. అతడు చెప్పిన వివరాల ప్రకారం హత్య జరిగిన తీరు, ప్రణాళికను ఛేధించారు. చివరికి సాక్ష్యాలు చూపించగా ముగ్గురూ నేరాన్ని ఒప్పుకున్నారు. దీంతో తల్లీకూతుళ్లు, ప్రియుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## కల్వకుంట్ల కవిత పోరాట ఫలితమే
## 42శాతం బీసీలకు రిజర్వేషన్ సాధించాం




**-యునైటెడ్ పూలే ఫ్రంటు రాష్ట కో కన్వీనర్ గొరిగే నర్సింహా కురుమ..**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జులై 10, మనవార్త.**

కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో యునైటెడ్ పూలే ఫ్రంటు జాగృతి పోరాట ఫలితమే 42శాతం బీసీలకు రిజర్వేషన్ సాధించాం అని గొరిగే నరసింహ కురుమ అన్నారు. యునైటెడ్ పూలే ఫ్రంటు రాష్ట కో కన్వీనర్ గొరిగే నర్సింహా కురుమ మాట్లాడుతూ, బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రాజకీయ విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్ల అమలుకు క్యాబినెట్ ఆర్డినెన్స్ ఇవ్వడంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎనలేనీ కృషి చేశారనీ, కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో రౌండ్ టేబుల్ సమావేశాలతో పాటు ఇందిరా పార్కు వద్ద సభతో విస్తృతంగా పోరాటం చేస్తూ రైల్ రోక్ కార్యక్రమానికి సైతం పిలుపునివ్వడం ద్వారా సాధ్యం అయ్యింది. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి బీసీ కులాల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## లలితా పరమేశ్వరి ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు





**-శత రుద్రాభిషేకం, చండీయాగం..**

**-అమ్మవారి ఆశీస్సులతో జన్మించిన చిన్నారులకు తులా భారం..**

**తూప్రాన్, జులై, 10. (మన వార్తా ప్రతినిధి. పి. ఆంజనేయులు గౌడ్)** లలితా పరమేశ్వరి ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు ఆలయ వ్యవస్థాపకుడు, దేవి ఉపాసకులు,హోమ యజ్ఞ క్రతువు సోమయాజుల రవీంద్రశర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా పూజ, మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం, చండీయాగం, అమ్మవారి ఆశీస్సులతో జన్మించిన చిన్నారులకు తులా భారం నిర్వహించారు. అలాగే వ్యాస పూజ, గురుపాద పూజ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయంలో గురుపౌర్ణమి గురువారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి మహా పూజ, మహాన్యాస పూర్వక శతరుద్రాభిషేకం, 1228 వ చండీయాగం, వ్యాసపూజ, అమ్మవారి ఆశీస్సులతో జన్మించిన చిన్నారులకు తులాభారం, ఆలయ వ్యవస్థాపకులు, దేవీ ఉపాసకులు, సహస్రాధిక చండీయాగ నిర్వాహకులు సోమయాజుల రవీంద్ర శర్మగారి శిష్యులు వారికి పాదపూజ నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహంలో స్క్రాప్ వేలం వేసిన అధికారులు...



**-చిన్న శంకరంపేట...**
**జూలై 10(మన వార్త ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహంలో స్క్రాప్ సామాన్లకు స్థానిక పంచాయతీ ఈవో ప్రదీప్, హాస్టల్ వార్డెన్ వెంకటస్వామిల సమక్షంలో వేలం పాట నిర్వహించారు, వేలంపాటలో బాబు, శేఖర్, స్వామి, ఎల్లేష్, అశోక్,లు పాల్గొన్నారు వేలంపాటలో స్వామి 71000 రూపాయలకు దక్కించుకున్నారు, వేలంపాటలో స్క్రాప్ సామాన్ తీసుకున్న వ్యక్తి పూర్తి డబ్బులు చెల్లించి స్క్రాప్ మెటీరియల్ తీసుకుపోవాలని హాస్టల్ వార్డెన్ వెంకటస్వామి సూచించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గిరిజన బాలుర వసతి గృహంలో స్క్రాప్ సామాను అంతా వేలం వేయడం జరిగిందని స్వామి అనే వ్యక్తి 71 వేల రూపాయలకు తీసుకోవడం జరిగిందని నేటి నుండి నాలుగు రోజుల లోపు అట్టి డబ్బులు చెల్లించి వేలం పాటలో పొందిన సామానంత తీసుకుపోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు,

## షిరిడి సాయిబాబా దేవాలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**చిన్న శంకరంపేట**
**జూలై 10(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

గురు పౌర్ణమి పురస్కరించుకొని చిన్న శంకరంపేట మండల కేంద్రంలో నీ శ్రీ శ్రీ షిరిడి సాయి మందిరంలో ఉదయం నుండి పూజలు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. షిరిడి సాయి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు జాల శ్యామ్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి వందలాదిగా భక్తులు హాజరై తీర్థ ప్రసాదాలను స్వీకరించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు లక్ష్మారెడ్డి, ఎన్ఆర్ఐ చందు, ఎస్ టూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె పోచయ్య మాట్లాడుతూగత తొమ్మిది సంవత్సరాల నుండి షిరిడి సాయి మందిరంలో ప్రతి గురువారం అన్నదానం నిర్వహించడం జరుగుతుందని, గురు పౌర్ణమి దత్త పౌర్ణమి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి అయ్యవారి వెంకన్న, అనిత, ప్రమీల, భారతి, బుచ్చమ్మ, కొలుకూరి సత్యనారాయణ రెడ్డి, బోట్టు యాదగిరి, రాధా కిషన్, సత్యనారాయణ రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు

## హిందూ సంస్కృతిలో గురువుకు ఉన్నత విశిష్ట స్థానం



**-శ్రీ విద్యాధరి క్షేత్ర వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి...**
**గజ్వేల్ జూలై 10 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గురువు క్షేత్రమైతే శిష్యుడు విత్తు కాగా, ఆ ఇద్దరి మేలు కలయికతో జ్ఞానమనే బంగారు పంట పండుతుందని శ్రీ విద్యాధరి క్షేత్ర వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి పేర్కొన్నారు. గురువారం వ్యాస పౌర్ణమి సందర్భంగా ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర ఆవరణలోని శ్రీ కంచి శంకరమఠంలో ఆలయ కమిటీ సభ్యులు గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధాంతి చంద్రశేఖర్ శర్మ ప్రసంగిస్తూ భారతీయ సంస్కృతిలో గురువు స్థానం ఎంతో విశిష్టమైనదని, ఉన్నతమైనదని, అయితే వ్యక్తి, సమాజ, దేశ వికాసానికి గురువు అనుగ్రహం, ప్రోత్సాహం, మార్గదర్శనం ఎంతో అవసరమని స్పష్టం చేశారు. ముఖ్యంగా సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు స్వరూపమే వ్యాస మహర్షి ఉద్భవ కాగా, ఆయన అందించిన వేదాలు మానవ మనుగడకు మూలమని పేర్కొంటూ అవి జ్ఞాన పరంపరను ప్రకాశింపజేస్తాయని తెలిపారు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే వారు గురువు కాగా, ఉత్తమ గురువు కోసం శిష్యుడు ఎలా తపిస్తాడో అదే స్థాయిలో గురువు సైతం శిష్యుడి ఉన్నతిపై దృష్టి పెడతాడని అన్నారు. గురువు జ్ఞానధారను ఒడిసి పట్టుకున్న శిష్యుడు సమాజ శ్రేయస్సుకు పరితపిస్తేనే గురువు లక్ష్య సిద్ధిస్తుందని చెప్పారు. అద్భుత ప్రపంచాన్ని తీర్చిదిద్దే శక్తిని గురువు శిష్యునికి అందిస్తుండగా, ప్రశ్నించే, శోధించే తత్వంతో శిష్యుడు సమున్నతంగా తీర్చిదిద్దబడతాడని పేర్కొన్నారు. శిష్యుడి ఉన్నతిని గురువు అకాంక్షిస్తుండగా, ఆ బంధం జీవితాంతం గుర్తుంటుందని వివరించారు. కాగా మొదటగా సిద్ధాంతి చంద్రశేఖర శర్మ, అరుణ దంపతులకు దాత సుర్వి భీష్మ గౌడ్ దంపతులు పాదపూజ నిర్వహించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, దాతలు దాచేపల్లి వెంకట కృష్ణారావు, బొమ్మిడాల సత్యనారాయణ, పొద్దుటూరి నర్సింహ రావు, గుడాల కృష్ణమూర్తి గుప్త, గంగ శ్రీనివాస్ గుప్త, ఇర్రి మల్లారెడ్డి, శ్రీరామ్ పండరి, రంగయ్య గుప్త, రాజేశ్వరరావు, పుష్పాల్ రెడ్డి, నూక బిక్షపతి గుప్త తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ డైరెక్టర్లకు ఘన సన్మానం



**గజ్వేల్ జూలై 10 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్ నాచారం దేవస్థానం డైరెక్టర్ గా, ప్రజ్ఞాపూర్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుండు లక్ష్మణ్ కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా గురువారం గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, మొనగారి రాజు,పద్మశాలి సంఘం పట్టణ యువజన అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ కాంగ్రెస్ నాయకుల తో కలిసి జగ్గయ్య గారి శేఖర్ కు, గుండు లక్ష్మణ్ కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా సర్దార్ ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందని, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు కైవసం చేసుకుంటుందని,ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా అమలు చేస్తూ ప్రజల ఆదరణ పొందుతున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉన్నదని, రాబోయే స్తానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాడిపల్లి శ్రీనివాస్, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్,గుంటుకు శ్రీనివాస్,అజార్, షాహిద్,కప్ప భాస్కర్,రాజు గౌడ్,గాజుల శ్రీనివాస్,అరుణ్, చెప్యాల శేఖర్ , శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గురుపూజోత్సవం, ఉపాధ్యాయులను సన్మానించిన బిజెపి మహిళా మోర్చా నాయకులు...



**చిన్న శంకరంపేట**
**జూలై 10**
**(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

గురు పౌర్ణమి సందర్భంగా చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మంజుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను, హనుమాన్ దేవాలయ పూజారినీ శాలువా లతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా విద్యార్థులకు చాక్లెట్లను పంచిపెట్టారు, అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మంజుల మాట్లాడుతూ గురువును మించిన దైవం లేదని జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాత అతి ప్రాముఖ్యత పొందిన వ్యక్తి గురువే అని గురువులను గౌరవించడం, ఆరాధించడం, ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని వారు తెలిపారు, గురువులను బ్రహ్మ విష్ణు ఈశ్వర దేవతలతో సమానంగా పోల్చడం జరిగిందని తల్లి జన్మనిస్తే గురువు తెలివిని అందిస్తూ ఉన్నత స్థాయికి ఎదిగేందుకు జ్ఞానాన్ని అందించడం జరుగుతుందని, అలాంటి గురువులను గురు పౌర్ణమి సందర్భంగా సన్మానించుకోవడం చాలా అభినందనీయమని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రామాయంపేట పట్టణ మహిళా మోర్చా బిజెపి అధ్యక్షురాలు లావణ్య తో పాటు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు నజియా సుల్తానా, రోజా,భవాని, సృజన, అఖిల, రత్న, తదితరులు పాల్గొన్నారు,

## ప్రమాదకరంగా మారిన రోడ్డు మధ్యలో గుంత, యుద్ధ ప్రాతిపదికన రోడ్డు మరమ్మతులు చేపట్టాలి..



**-జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్ డిమాండ్...**
**వేములవాడ , జూలై 10 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వేములవాడ పట్టణం నుంచి అయ్యోరుపల్లి, రామన్నపేట మధ్యలో ఈ మధ్యకాలంలోనే లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణం చేపట్టిన సందర్భంలో అదే సమయంలో అక్కడున్న వ్యవసాయానికి సంబంధించిన రైతు ఆ రోడ్డు మధ్యలో నుంచి పైప్ లైన్ గురించి కందకం తవ్వడం వల్ల ఇప్పుడు ఈ రోడ్డు వెంబడి వెళ్లే ద్విచక్ర వాహనదారులకు ప్రమాదకరంగా మారి, సాయంత్రం వేళల్లో ఆ గుంత దగ్గరికి వచ్చేదాకా కూడా ఏర్పడిన పరిస్థితులు దాపురించినాయి. ఎవరైతే ఆ రోడ్డు మధ్యలో నుంచి పైపు వేసిన రైతు మీద, చర్యలు తీసుకొని యుద్ధ ప్రాతిపదికన ఆ రోడ్డు మరమ్మత్తులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడవలసిన బాధ్యత రోడ్ల భవనాల శాఖ అధికార యంత్రాంగం మీద ఉంది కాబట్టి ఆ దిశగా మరమ్మతులు చేపట్టాలని వాహనదారుల పక్షాన,జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్ పత్రిక ముఖంగా డిమాండ్ చేయడం జరుగుతుంది..


## యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



**గజ్వేల్ జూలై 10 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి జన్మదిన సందర్భంగా గురువారం ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ పూజారులు డాక్టర్ యాదవ రెడ్డి దంపతులకు శేష వస్త్రంతో సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా డాక్టర్ యాదవ రెడ్డి మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని నా జన్మదినం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించడం జరిగిందని సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పాడిపంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా సంతోషంగా ఉండాలని స్వామి వారిని వేడుకోవడం జరిగింది అని అన్నారు

## గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు..



**వేములవాడ , జూలై 10 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్ తిప్పాపూర్ లోని సాయిబాబా ఆలయాల్లో గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి,స్వామి వార్లను దర్శించుకున్న బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి %ద% మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ సర్పంచ్ పోలాస నరేందర్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, మారం కుమార్, జోగిని శంకర్ , గోలి మహేష్, వాసాల శ్రీనివాస్, కృపాల్, సుంకపాక రాజు, దేవరాజు, పర్వేజ్, సందీప్, రాకేష్, కిరణ్, వినీత్, సాయి పటేల్, ఆలయ నిర్వాహకులు, సభ్యులు, భక్తులు తదితరులు.

# పదోన్నతులు చేపట్టాలి



**- ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్.**
**-ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని...**
**-స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్ ప్రభుత్వాన్ని కోరారు...**
**జగిత్యాల జిల్లా: జూలై 10 మన వార్త ప్రతినిధి (తోవిటి వెంకటస్వామి)**

బుగ్గారం మండలంలో పలు పాఠశాలల్లో ఎస్టీయు సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పి జి హెచ్ ఎం స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు చేపట్టాలన్నారు.రాష్ట్రంలో వివిధ కారణాలతో మిగిలిపోయిన స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హిందీ పోస్టులను వెంటనే ఉమ్మడి సీనియార్టీ ప్రాతిపదికన పదోన్నతులు చేపట్టి భర్తీ చేయాలన్నారు. బీఈడీ పూర్తి చేసిన ఎస్జిటిలకు సైతం ఎల్ఎఫ్ఎల్ పదోన్నతులు కల్పించాలని కోరారు.రాష్ట్రంలో రెండో పీఆర్సీ గడువు ముగిసి నేటికి రెండేళ్లు పూర్తి అయిందని, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2018 లో వచ్చిన రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం కొత్తగా సర్వీస్ రూల్స్ రూపొందించి, ఎంఈవో, డిప్యూటీ ఈవో, డైట్ లెక్చరర్ పోస్టులకు పదోన్నతులివ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లుల మంజూరు కోసం కేబినెట్ ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెలా 700 కోట్లు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. త్వరితగతిన హెల్త్ కార్డులపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఆరు నెలలకోసారి ఇచ్చే కరువుభత్యం క్రమం తప్పకుండా ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షుడు జుట ప్రధాన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాటిపర్తి దశరథ రెడ్డి, రాపర్తి రాజేష్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ నంద్యానాయక్, సతీష్ , ఉపాధ్యాయులు ఉన్నారు..

## నేరాల కట్టడికై కార్డెన్ సెర్చ్ -తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్



**-తనిఖీలో భారీగా పట్టుబడ్డ వాహనాలు, మద్యం, పలువురుపై కేసు నమోదు...**

**తూప్రాన్ జులై 10 (మన వార్తా ప్రతినిధి, పి. ఆంజనేయులు గౌడ్)** మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ లో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. తూప్రాన్ సబ్ డివిజన్ పరిధిలోని ముగ్గురు సిఐలు, ఎస్సైలు, సుమారు 150 మంది సిబ్బంది కాళ్ళకాల్ గ్రామాన్ని గురువారం తెల్లవారు జామున జల్లెడ పట్టారు. సరైన ధ్రువపత్రాలు లేని 80 టూ వీలర్ వాహనాలు, ఆల్టో కారు, ఆటోను సీజ్ చేసినట్టు డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. అలాగే గ్రామంలో మద్యం అమ్ముతున్న బెల్ట్ షాప్ నిర్వాహకులపై దాడి చేసి 285 లిక్కర్ బాటిల్స్ ను స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు డిఎస్పి తెలిపారు. నేరాల అదుపులో భాగంగా కాళ్ళకల్ గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపారు. ఈ దాడిలో తూప్రాన్ సిఐ రంగాకృష్ణ, నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, రామయంపేట సిఐ వెంకటరాజ గౌడ్, తూప్రాన్ ఎస్ఐ శివానందం, మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్, డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధిక ఫీజులు నియంత్రించాలి గోండ్వాన సంక్షేమ పరిషత్




**-విద్య హక్కు చట్టం నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాల లైసెన్స్ రద్దు చేయాలి పూనెం సాయి...**

మండలంలో ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలని గోండ్వన సంక్షేమ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు.బుధవారం నాడు మండల విద్య అధికారి ఎంఈఓ జివివి సత్యనారాయణ ప్రవేట్ విద్య సంస్థతో సామాన్య గిరిజనుల సమస్య పై మెమొరాండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ మాట్లాడుతూ. విద్యాహక్కు చట్టాన్ని చట్టాన్ని పూర్తిగా అమలు చేయకపోవడంతో ప్రైవేట్ స్కూలు యజమానులు మితిమీరిన ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.అధిక ఫీజులను అరికట్టాలని, స్కూల్లో యూనిఫామ్స్,బుక్స్ అత్యధిక ధరలకు అమ్మకుండా చూడాలన్నారు.ప్రైవేట్ స్కూళ్లలో సరియైన వసతులు లేవని,ఈ విషయంలో ఎంఈఓ, డిఈఓ పూర్తి పర్యవేక్షణ చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని డిమాండ్ చేశారు.విద్య హక్కు చట్టం నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాల లైసెన్స్ రద్దు చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వమే ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని,ప్రభుత్వ స్కూళ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందని గుర్తు చేశారు.విద్యార్థులకు ఇదంతా చేయాలంటే రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేడని విద్యాశాఖ మంత్రి పదవీ ముఖ్యమంత్రి దగ్గరే ఉంచుకున్నాడని వెంటనే విద్యాశాఖ మంత్రిని నియంచాలని అన్నార.విద్యార్థులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జి ఎస్ పి మండల నాయకులు పర్శిక అనిల్ ఉన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం...



**నిజాంపేట జూలై 10 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

నిజాంపేట మండల కేంద్రానికి చెందిన కొమ్మట శ్రీధర్(28) గత ఐదు రోజుల క్రితం మద్యం మత్తులో పురుగుల మందు సేవించి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బుధవారం మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, దృష్టికి తీసుకెళ్లగా తక్షణ సహాయం కింద మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,చేతుల మీదుగా మృతుని భార్యకు 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న మైనంపల్లి రోహిత్ రావు,హనుమంతరావు,లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కొమ్మాట బాబు, సుధాకర్, బాల్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్,టై,బెల్ట్ పంపిణీ...



**నిజాంపేట జూలై 10 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

నిజాంపేట మండల ప రి ది, లో ని కాసింపూర్ తాండ గ్రా మ ం ల ో గురువారం ప్రైమరీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్ టై బెల్ట్,లను నిజాంపేట మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులు రాంచందర్ నాయక్, అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార్, అంగన్వాడీ టీచర్ నాగలక్ష్మి, గ్రామస్తులు మోహన్ నాయక్,చింటు నాయక్, గణేష్ నాయక్,ప్రకాష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రగతి ధర్మారంలో కరెంటు అంతరాయం...

**నిజాంపేట జూలై 10**
**(మన వార్త ప్రతినిధి నరేందర్)**

రామాయంపేట మండల పరిధిలోని ప్రగతి ధర్మారం సబ్స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు నేడు ఉదయం11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఏఈ గణేష్,ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగతి ధర్మారం 33/11కెవి సబ్స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని దీనికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

## భువనగిరిలో జోరుగా కల్తీ పాల మాఫియా....



**-కల్తీ పాల వ్యాపారాన్ని భగ్నం చేసిన పోలీసులు...**
**-కల్తీ పాలతో వ్యాపారం చేస్తే కలకటాలపాలే..పోలీసుల హెచ్చరిక...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మన్నెవారి పంపు గ్రామంలో కల్తీ పాలను తయారు చేస్తున్న వ్యక్తిపై గురువారం రోజు బోనగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామంలో జరిగిన ఈ సఘటనలో సామల సత్తిరెడ్డి అనే వ్యక్తి తన ఇంటి వద్ద కల్తీ పాలను తయారు చేస్తూ , అట్టిపాళ్లను హైదరాబాద్ కి సరిపడా చేస్తున్నాడని భువనగిరి రూరల్ ఎస్ఐ ఎం. అనిల్ కుమార్ తెలిపారు. ఉదయం 6 గంటల ప్రాంతంలో పోలీసులకు అందిన సమాచారం ఆధారంగా రూరల్ పోలీసులు గ్రామంలో తనిఖీలు చేపట్టి ఘటనా స్థలంలో 80 లీటర్ల కల్తీ పాలు , 5 కిలోల స్కిమ్డ్ మిల్క్ పౌడర్ ప్యాకెట్లు , 500 మిల్లీలీటర్ల హైడ్రోజన్ పెరాక్సైడ్ , 400 మిల్లీమీటర్ల ఎసిటిక్ యాసిడ్ ను భువనగిరి రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రజా ఆరోగ్యానికి హానికరమైన ఈ కల్తీ పదార్థాలతో వ్యాపారం చేస్తున్నట్టు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందన్నారు. కల్తీ పాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. జిల్లా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కల్తీ పాల ఉత్పత్తి పై నిషేధం విధించామని , భవిష్యత్తులో ఇటువంటి తరహా చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని భువనగిరి రూరల్ ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు.

## ఇంటి స్థలాలు ఇవ్వాలని పేదల పాదయాత్ర..కలెక్టరేట్ ముట్టడి




**-ఇంటి స్థలాలు ఇచ్చే వరకు భూ పోరాటం ఆగదు...**
**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జహంగీర్...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**

పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చే వరకు భూపోరాటం ఆగదని వెంటనే ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున భువనగిరి పట్టణంలో ఇంటి స్థలాలు లేని పేదలు సిపిఐ (ఎం) భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గుడిసె వాసులతో సిపిఎం జిల్లా కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు భారీ పాదయాత్ర నిర్వహించి కలెక్టరేట్ ను ముట్టడించడం జరిగింది. పాదయాత్ర పొడువునా ఇంటి స్థలాలు ఇవ్వాలని , పట్టాలు ఇచ్చిన 700 సర్వే నంబర్ లో ఇంటి స్థలాలు కేటాయించాలని నినాదాలు చేస్తూ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అధ్యక్షతన జరిగిన కలెక్టరేట్ ముట్టడిలో ముఖ్య అతిథిగా హాజరైన సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు , జిల్లా కార్యదర్శి ఎం.డి జాంగిర్ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలోని ముగ్దుంపల్లి రోడ్ లో గల 700 సర్వే నంబర్ లో 2005 లో 105 మంది పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చి నేటికి 20 సంవత్సరాలు గడుస్తున్న ఇంత వరకు స్థలాలు కేటాయించక పోవడం పేదల పట్ల ప్రభుత్వాల చిన్న చూపు అర్థం అవుతుందని విమర్శించారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా పరిష్కరిస్తుందని ఆశగా ఎదురుచూసిన ప్రజలు నిరాశకు గురై ఉండడానికి గూడులేక గుడిసెలు వేస్తే వాటిని కూల్చి తగలబెట్టడం ప్రభుత్వ దుర్మార్గమైన చర్య అని వెంటనే పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 20 వ తేదీవరకు వేచి చూసి అనంతరం ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేశారు. సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు , పోలీసులు నిరుపేదల ఎడల వ్యవహరిస్తున్న వైఖరి సరిగా లేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వం వైఖరే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పట్ల వ్యవహరిస్తుందని విమర్శించారు.కలెక్టర్ రావాలి అని నినాదాలు చేయడంతో పోలీసులు జోక్యం చేసుకొని నాయకత్వాన్ని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ కి తీసుకెళ్లడం జరిగింది. సమస్యలను తెలియజేస్తూ జెయింట్ కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం జేసీ మాట్లాడుతూ 700 సర్వే లో ప్రభుత్వ భూమిని వెంటనే సర్వే నిర్వహించి పేదలందరికీ వచ్చే ప్రయత్నం చేస్తామని హామీ ఇవ్వడంతో ముట్టడిని విరమించు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా మండల పట్టణ నాయకులు కార్యకర్తలు నిరుపేదలు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫాం సాగుతో రైతులకు పెరగనున్న ఆదాయం....



**-జిల్లాలో ఆయిల్ ఫామ్ తోటల సాగు పెంచాలి రైతులకు సూచించిన ఆలేరు ఎమ్మెల్యే...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఆయిల్ ఫామ్ సాగు చేయడం ద్వారా రైతులకు అధిక ఆదాయం వస్తుందని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. గురు వారం రోజు ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో రైతు నర్రా నారాయణ రెడ్డి , సీతా రాం రెడ్డి , వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య , యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు , మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ ఫామ్ తోటల సాగును పెంచాలని , రైతులకు ఖర్చు తగ్గించే పంట ఆయిల్ ఫామ్ , ఆయిల్ ఫామ్ తోటల సాగుకు మెండుగా అవకాశాలువున్నాయని , పంట మార్పిడి రైతులకు అధిక ఆదాయాన్ని ఇస్తుందన్నారు. ఆయిల్ పామ్ పంట యొక్క అవశ్యకత గురించి వాటి లాభాలు , ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీల గురించి మరియు తోటల యాజమాన్య పద్ధతులు ఐన (ఎరువుల వాడకం , నీటి యాజమాన్యం , అంతర పంటలు , అంతరకృషి చర్యలు) ల గురించి క్లుప్తంగా రైతులకు వివరించడం జరిగింది. సూక్ష్మ సేద్య పరికరాలను రాయితీపై ఎస్సీ , ఎస్టీ రైతులకు 100 శాతం బిసి రైతులకు 90 శాతం , ఓసి రైతులకు 80 శాతం , ప్రభుత్వం రాయితీ కల్పిస్తుంది. ఈ పంట సాగుతో రైతుకు ఎకరాకు 1.5 నుండి 2 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉంది. ఈ పంట సాగులో చీడపీడల సమస్య , కోతుల బెడద , ప్రకృతి వైపరీత్యాల సమస్య ఉండదు అన్నారు. ముందుగా గుర్తించిన ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు ఉద్యానవన , వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా ఫలితాలు సాధించాలన్నారు.ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ జిల్లాలో రైతుల ముందుకు రావాలన్నారు. పంట మార్పిడి విధానం రైతులకు లాభం చేకూరుస్తుందని రైతులకు తెలియజేయాలన్నారు. రైతులకు పంట దిగుబడితో అధిక లాభాలను చేకూర్చే ఆయిల్ ఫామ్ తోటల విస్తీర్ణం పెంచాలని అన్నారు. ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి నేతృత్వంలో రైతులను ప్రోత్సహిస్తున్నరని అన్నారు. ఐదు సంవత్సరాల తర్వాత ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయం రైతులకు వస్తుందన్నారు. సంప్రదాయ పంటలే కాకుండా ఇతర పంటలను కూడా రైతులకు పండించే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ డైరెక్టర్ బాబు , ఓ ఎస్ డి కిరణ్ , ఆయిల్ ఫెడ్ స్పెషల్ ఆఫీసర్ తిరుమలేష్ రెడ్డి , జిల్లా ఉద్యానవన అధికారి సుభాషిణి , జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భూభారతి రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత నివ్వాలి...



**-ఆగస్టు15 నాటికి అన్ని దరఖాస్తులను పరిష్కరించాలి...**
**-మండల తహసీల్దార్ లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భూ భారతి రెవిన్యూ సదస్సు లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు మండల తహసీల్దార్ లను ఆదేశించారు. గురువారం రోజున మినీ మీటింగ్ హాల్ మండల తహసీల్దార్ లతో భూ భారతి , రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి , సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలన్నారు. భూభారతి రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను కేటగిరీల వారీగా విభజిస్తూ సత్వరమే వాటిని ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలన్నారు. రెవిన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను నిశితంగా పరిశీలిస్తూ త్వరతగతిన వాటిని పరిష్కరించాలన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలి అన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మండల తహసీల్దార్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరపాలన్నారు. అవసరమైన రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి , రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణారెడ్డి , మండల తహసీల్దార్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా భగవద్గీత జ్ఞాన మందిరంలో ప్రత్యేక పూజలు...



**జమ్మికుంట, జులై 10(మనవార్త)**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని స్థానిక భగవద్గీత జ్ఞాన మందిరంలో ఆషాడశుద్ధ గురు పౌర్ణమి సందర్భంగా గురుపూజ,లక్ష కుంకుమార్చన,శ్రీ లక్ష్మీదేవి మాతకు కుంకుమార్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలో పాల్గొన్నారు. తంగళ్ళపల్లి మోహన్ ప్రసాద్ -శోభారాణి ప్రసాద ధాతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం వచ్చినభక్తులకు తీర్ధ ప్రసాదం అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పురం వైకుంఠం, తంగళ్ళపల్లి రాజా భాస్కర్,యాంసాని సమ్మయ్య, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొనడం జరిగింది.

## ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని పేదలకు పంచేవరకు పోరాటం ఆగదు



**-టీజేఎస్ జిల్లా కన్వీనర్:మోరె గణేష్...**

**శంకరపట్నం:జూన్10(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని పేదలకు పంచేవరకు పోరాటం ఆగదని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు మోరే గణేష్ అన్నారు. రెవెన్యూ అధికారులు పూర్తి ఎంక్వయిరీ చేసి చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ గారు ఆదేశాలు ఇచ్చినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు ఈనెల18 వరకు స్పందించకుంటే 18న తహసిల్దార్ కార్యాలయం ముట్టడిస్తామని అన్నారు. శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 703లో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దురాలను ఏర్పాటు చేయడం జరిగిందని,హద్దురాళ్ల లోపటి భాగంలో పలువురు భూములను ఆక్రమించి రేకుల షెడ్లు,పశువుల కొట్టములు అక్రమంగా నిర్మించడం జరిగిందన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు సంబంధించిన నిరుపేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాల కింద ప్రతి కుటుంబానికి రెండు గుంటలకు ప్రొసీడింగ్స్ ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగింది. కాగా మిగతా కొన్ని ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని కేటాయించిన ఇండ్లకు ప్రొసీడింగ్స్ అనుమతులు పరిశీలించి అక్రమ నిర్మాణాలు తొలగించవలసిందిగా పలుమార్లు అనేక ధర్నాలు అరెస్టులు నిరాహార దీక్షలు నిరసనల ద్వారా జిల్లా పాలనాధికారి గారికి ఫిర్యాదులు చేయగా స్పందించిన జిల్లా కలెక్టర్ పలుమార్లు ఆదేశాలు జారీ చేసినప్పటికీ నిర్లక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారుల వైఖరికి నిరసనగా ఈనెల18న తెలంగాణ జన సమితితో పాటు వివిధ రాజకీయ పార్టీలను ప్రజాసంఘాలను యువజన సంఘాలను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను కలుపుకొని గూడులేని నిరుపేదలకు ఇళ్లస్థలాల కింద స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ నాయకులు కోరపెల్లి శివప్రసాద్,గాజుల శ్యామ్,మోరే శ్రీకాంత్,దాసారపు శివస్వామి,మోరే వంశీ,కోరపల్లి శివసాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో ఘనంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు...



**జమ్మికుంట, జులై 10( మన వార్త )**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సత్రం నందు గురుపౌర్ణమి సందర్భంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పూజలో పాల్గొని పురోహితుల ఆధ్వర్యంలో పూజను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆర్యవైశ్య సత్రం అధ్యక్షుడు కాసం నగేష్ మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైనదిగా భావించే సామూహిక సత్యనారాయణ వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతున్నాయి అన్నారు. సత్యనారాయణ స్వామి అనుగ్రహం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో ఒకే చోట చేరి ఈ వ్రతాన్ని ఆచరించడం జరుగుతుందని అన్నారు. వ్రతం అనంతరం భక్తులందరికీ ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సేవా సంస్థన్ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సాయి బాబా ఆలయంలో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు....



**-దత్తాత్రేయుడు సేవలో ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య....**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని సాయిబాబా ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య గురు పౌర్ణమిని పురస్కరించుకొని గురువారం రోజు సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో గుతుదత్తా ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ గురు పౌర్ణమి సందర్భంగా సాయినాథుడికి దత్తాత్రేయుడికి మహాభిషేకం , ప్రత్యేక అలంకరణ , ప్రత్యేక పూజలు , తీర్థ ప్రసాద వితరణ , మహా హారతి వంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆలయ కమిటీ చైర్మన్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారంతో కూడిన కిట్ల పంపిణీ...






**-హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్...**

**-చెన్న లక్ష్మణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గర్భిణీ స్త్రీలు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో గురువారం రోజు రోటరీ డెసిగ్నేటెడ్ డే సందర్భంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అర్బన్ కాలనీ నందు మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం క్రింద 10 మంది గర్భిణీ స్త్రీలకు రూ. 2500 "ప్రాజెక్టు వాల్యూ రూ. 25 వేల" చొప్పున పౌష్టికాహారం , కోడిగుడ్లతో కూడిన కిట్లను మాజీ అధ్యక్షులు చెన్న లక్ష్మణ్ కందారు రమేష్ బాబు సభ్యుల సహకారంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎం. మనోహర్ గార్ల చేతుల మీదుగా గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పలుగుల నాగేశ్వరరావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వార ఆరోగ్య పరిరక్షణ , విద్యారంగంలో విద్యార్థులకు సహకారం , సామాజిక సేవలో ముందు వరుసలో ఉంటామన్నారు. డా. మనోహర్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా మొన్న కలెక్టరేట్ లో హెల్త్ క్యాంపు నిర్వహించినందుకు ఆయన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. యశోద , డా. నిరోషా మెడికల్ ఆఫీసర్ తోపాటు మాజీ అధ్యక్షులు శెట్టి బాలయ్య యాదవ్ , మంచి కంటి వెంకటేశం , బండారు శ్రీనివాసరావు , కరిపే నర్సింగ్ రావు , కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి , తవిటి వెంకటనారాయణ కార్యదర్శి , ఆరోగ్య కేంద్ర డాక్టర్లు , సిబ్బంది , ఆశ వర్కర్ లు , లబ్ధి దారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా అక్రమ ఫైనాన్స్ వ్యాపారస్తులపై పోలీసుల కొరడా..



**-10 మందిపై కేసులు నమోదు,సుమారుగా 60 లక్షల రూపాయల విలువ గల వివిధ డాక్యుమెంట్లు స్వాధీనం...**

**జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్..**

**రాజన్న సిరిసిల్ల జిల్లా జూలై 10 ( మన వార్త ప్రతినిధి ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా అక్రమ వడ్డీ,ఫైనాన్స్ వ్యాపారాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో పది మందిపై కేసులు నమోదు చేయగా,సుమారు రూ. 60 లక్షల విలువైన వివిధ డాక్యుమెంట్లతో పాటు తాకట్టు పెట్టుకున్న పలు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం,ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకునేందుకు పోలీసులు 20 బృందాలుగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 4 ద్విచక్ర వాహనాలు,ఒక ఆటోతో పాటు రూ. 60 లక్షల విలువైన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ,ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీలు వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు తమ అత్యవసర పరిస్థితుల కోసం అధిక వడ్డీలకు అప్పులు చేసి,తరువాత వాటిని చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడి కుటుంబాలను ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు. ప్రభుత్వ అనుమతితో చట్టబద్ధమైన పద్ధతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలని ఎస్పీ సూచించారు. ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ ఫైనాన్స్ వ్యాపారం నడిపేవారి వివరాలను జిల్లా పోలీస్ కార్యాలయంలో లేదా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు,సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడమే పోలీసు శాఖ లక్ష్యమని తెలిపారు. అప్పు తీసుకోవడం లేదా ఇవ్వడం నేరం కాదని,అయితే ఆర్‌బీఐ నియమ నిబంధనలు,తెలంగాణ మనీలెండింగ్ చట్టం ప్రకారం చట్టబద్ధంగా లైసెన్సుతో మాత్రమే అప్పులు ఇవ్వవచ్చు,తీసుకోవచ్చని ఎస్పీ స్పష్టం చేశారు. చట్ట విరుద్ధంగా,అధిక వడ్డీ రేట్లతో సామాన్యులపై దౌర్జన్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**-శ్రీరంగాపూర్ మండల టీఎస్ యుటిఎఫ్...**

**మన వార్త శ్రీరంగాపురం ప్రతినిధి జులై 10 :**

శ్రీరంగాపూర్ మండలంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి తిమ్మప్ప,జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం 2023 జూలై 1 నుంచి అమలు చేయాల్సిన పిఆర్సి ఇప్పటికి రెండు సంవత్సరాలు గడిచిన నివేదిక రాకపోవడం, పెండింగ్లో ఉన్న డిఏ లను ప్రకటించాలని,అదేవిధంగా రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని, కేజీబీవీ ఉద్యోగుల సమ్మె కాలానికి సంబంధించిన వేతనం విడుదల చేయాలని మరియు తదితర సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు కురుమన్న,గౌరవాధ్యక్షులు శ్రీనివాసులు,నరసింహ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్ ను పరిశీలించిన గ్లోబల్ సెంటర్ ఫర్ డెవలప్మెంట్ టీం..



**జమ్మికుంట, జులై 10( మన వార్త ప్రతినిధి):**

గ్లోబల్ సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ ది చైల్డ్ టీం సభ్యులు జమ్మికుంట మండలంలోని జగ్గయ్య పల్లె అంగన్వాడి సెంటర్ ని పరిశీలించారు. చైల్డ్ టీం సభ్యులు పిల్లల యొక్క రోజువారి కార్యక్రమాలు మరియు అంగన్వాడీ టీచర్ బాలింతలకి మరియు అంగన్వాడి పిల్లలకి చెప్పే కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు మరియు ప్రతిరోజు పిల్లలకి మరియు వారి యొక్క తల్లులకి బాలింతలకి ఇచ్చే శిక్షణ గురించి తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా అంగన్వాడి పిల్లలు మరియు తల్లులు ఇచ్చిన సమాచార సూచనలు తెలుసుకొని రానున్న రోజులలో అంగన్వాడి సెంటర్లలో అనేక కార్యక్రమాలు చేపడతామని అంగన్వాడీ టీచర్ కు మరియు తల్లులకు సలహాలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ ది చైల్డ్ టీ మెంబర్స్ మరియు అంగన్వాడి సిడిపిఓ సుగుణ, అంగన్వాడి సూపర్వైజర్ శిరీష, ప్రీ స్కూల్ నితిన్ మరియు అంగన్వాడి కార్యకర్త సోమ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## బాగిర్తి పల్లి ఏటి కాలువ కట్టకు ఈత మొక్కలు నాటిన ఎక్సైజ్ అధికారులు...



**చిన్న శంకరంపేట**

**జూలై 10 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

ఈత ఖర్జూర నీర ఆరోగ్యానికి ఎంతో మేలని, స్వచ్ఛమైన కల్లును అందించేందుకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఈత మొక్కలు నాటినట్లు ఎక్సైజ్ సీఐ నరేందర్ రెడ్డి తెలిపా, చిన్న శంకరంపేట మండలం సూరారం బాగిర్తి పల్లి శివారులో ఏటికాలువ కట్టకు గౌడ సంఘం ఆధ్వర్యంలో 500 ఈత మొక్కలు నాటారు, ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు కల్తీకల్లు సేవించి అనారోగ్యాల పాలు కావద్దని, ఈత చెట్టు నుంచి వచ్చే స్వచ్ఛమైన కల్ళు పదార్థాలను సేవించాలని ఆయన సూచించారు ఈత ఖర్జూర నీర ప్రాముఖ్యతపై ఆయన ప్రజలకు వివరించారు, ఈ కార్యక్రమంలోచిన్న శంకరం పేట ఎస్సై నారాయణ గౌడ్, ఎక్సైజ్ ఎస్సై విజయ్ సిద్ధార్థ, పోలీస్ సిబ్బంది, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, గీత కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలోని శ్రీ లక్ష్మీ గణపతి శిరిడి సాయిబాబా దేవాలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు..



**జమ్మికుంట, జులై 10( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట పట్టణంలోని శ్రీ లక్ష్మీ గణపతి శిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హెూమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు గురు పౌర్ణమి ప్రాముఖ్యతను వివరించారు, మధ్యాహ్నం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఈ పవిత్రమైన రోజున అధిక సంఖ్యలో భక్తులు దేవాలయానికి విచ్చేసి సాయిబాబాను దర్శించుకుని, ఆయన ఆశీస్సులు పొందారు.

## కాంగ్రెస్ ఎన్నికల హామీలు అమలు చేయాల్సిందే లేదంటే ఆందోళనలు తప్పవు



**-బిఆర్ ఎస్ మహిళా నాయకురాలు పూసల ప్రభావతి రెడ్డి....**

**హుజురాబాద్, జులై 10( మన వార్త ప్రతినిధి):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపించాలని, తద నంతరమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బి ఆర్ ఎస్ మహిళా నాయకురాలు దాటిందని పూసల ప్రభావతి రెడ్డి డిమాండ్ చేసారు. గురువారం హుజురాబాద్లో ఆమె విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేకపోయిందని విమర్శించారు. నాడు ఎన్నికల సందర్భంగా పంటల బీమా అమలు చేస్తాం.. అందులో రైతుల వాటా కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని ఊదరగొట్టి.. నేడు రెండు సీజన్లు గడిచినా పంటల బీమా ఊసే కాంగ్రెస్ సర్కార్ ఎత్తడం లేదన్నారు. అటు అకాల వర్షాలకు నష్ట పోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం ఇవ్వక, ఇటు పంటల బీమా పైసలు రాక రైతన్నను అరిగోస పెడుతున్న రైతు ద్రోహి రేవంత్! అని ఆమె ఆరోపించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో సాగునీటికి, తాగునీటికి, విద్యుత్ కు ఇబ్బంది లేకుండా చేసారని, నిరుపేద, మధ్యతరగతి జనం కోసం, రైతుల కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, గురుకుల పాఠశాలలు, దళిత బంధు, రైతు బంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్, మిషన్ భగీరథ, కాకతీయ వంటి ఎన్నో పథకాలు అమలు చేసారని గుర్తు చేసారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏం చేస్తుందో ప్రజలకు అర్థం కావడం లేదని, సంక్షేమ పథకాల అమలు నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రం దివాళా తీసిందని, అప్పు పుట్టడం లేదని, తాము ఏమి చేయలేమని కాంగ్రెస్ నాయకులే చెప్తున్నారని, రాష్ట్ర ప్రజల మానసిక స్థైర్యాన్ని, రాష్ట్ర విశ్వసనీయతను కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని ఆమె ఆరోపించారు. దేశంలోనే నెంబర్ వన్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ అధోగతిపాలు చేస్తోందని, ఇలాంటి ప్రభుత్వాన్ని తాము ఎన్నడూ చూడలేదని ప్రజలు చెప్తున్నారని ప్రభావతి రెడ్డి అన్నారు. ఏడాది కాలం కాకముందే ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ ఎస్ నేతలను ప్రతినిత్యం విమర్శించడం మానుకుని ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని ఆమె సవాల్ చేసారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ హామీ అమలు చేయాలని, మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేసి కార్పొరేషన్ పదవులను మహిళలకు కట్టబెట్టాలన్నారు. ఇప్పటికైనా మహిళలకు మంత్రిమండలిలో, కార్పొరేట్ పదవులలో తగిన ప్రాధాన్యత కల్పించి కాంగ్రెస్ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ప్రభావతి రెడ్డి సూచించారు.

## ఏఎస్ఐ నుంచి ఎస్ఐగా పదోన్నతి



**-సన్మానించిన ఎస్ఐ యుగంధర్ రెడ్డి....**

**పెబ్బేరు.జులై 10 (మన వార్త ప్రతినిధి)**
పెబ్బేరులోనీ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న జయరాములు ఇటీవలే ఎస్ఐగా పదోన్నతి పొంది నారాయణపేట జిల్లాకు బదిలీ అయ్యారు. పెబ్బేరు పోలీస్ స్టేషన్లో రిలీవ్ అయిన సందర్భంగా ఎస్ఐ యుగంధర్ రెడ్డి వారి సిబ్బంది జయరాములును సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ...కొన్నేళ్లుగా పెబ్బేరు పోలీస్ స్టేషన్లో ఎలాంటి మచ్చ లేకుండా పనిచేశారని కొనియాడారు.పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత మరింత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణతో నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల ఉన్న నమ్మకాన్ని, గౌరవాన్ని మరింత పెంచే విధంగా చూడాలని, సర్వీసులో మరిన్ని ఉత్తమ సేవలను అందించి తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్ఐ అన్నారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగర్ కర్నూలు జిల్లామంత్రుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు




**జులై 10 మన వార్తా ప్రతినిధి**

**-నూతన మెడికల్ కళాశాల ప్రారంభం, పలు నూతన రోడ్లకు శంకుస్థాపనలు...**

**-ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, రాజేష్ రెడ్డి...**

నాగర్ కర్నూల్ జిల్లాలో ఈ నెల 11నశుక్రవారం రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, పార్లమెంటు సభ్యుడు మల్లురవిలు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేసేందుకు పర్యటించనున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచకుల్ల రాజేష్ రెడ్డి లు తెలిపారు. రూ.189 కోట్లతో కల్వకుర్తి నియోజకవర్గం కొట్ర గేట్ నుండి కల్వకుర్తి పట్టణానికి నాలుగు వరుసల రహదారి, పట్టణంలో వంద పడకల ఆసుపత్రి, వెల్దండ నుండి సిరసనగండ్లకు, కొట్ర తండా నుంచి తలకొండపల్లి మార్గంలో రెండు వరసల రోడ్ల నిర్మాణానికి మంత్రులు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

## యోగా మాస్టర్ కు సన్మానం



**గంభీరావుపేట. జులై 10 మనవార్త ప్రతినిధి**
గురు పౌర్ణమి సందర్బంగా గత కొన్ని రోజుల నుండి కేజీ టు పీజీ.క్యాంపస్ యోగ ను ఉచితంగా నేర్పిస్తున్న యోగ మాస్టర్ పెరిమెల్లి దేవయ్య సార్ ను మార్నింగ్ వాకర్స్ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్నింగ్ వాకర్స్ సభ్యులు సుంకోజు రమేష్, డాక్టరు.చింత చిరంజీవి, డాక్టరు.సత్యనారాయణ, మూడ రమేష్,దేవసాని కృష్ణ, దోసల శ్రీనివాస్, .బాలరాజు, .నాగరాజు, సుధాకర్, వాసం రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## కరీంపేటలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం



**శంకరపట్నం:జూలై10(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం కరీంపేట గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో గోల్కొండ కృష్ణ తెలిపారు.గతంలో పెద్ద మొత్తంలో డెంగ్యూ మలేరియా కేసులు నమోదవడం వలన ఈసారి అటువంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ప్రత్యేక శానిటేషన్ నిర్వహించినట్లు పేర్కొన్నారు.గ్రామపంచాయతీ పరిధిలో మూడు జోన్లుగా విభజించి డెంగ్యూ మలేరియా కేసులు ఎక్కువ వచ్చే ప్రదేశాల్లో పంచాయతీ కార్యదర్శులతో సహా మల్టీపర్పస్ వర్కర్ లను ప్రత్యేక శానిటేషన్ కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రవణ్,ఎంపీఓ ప్రభాకర్,పంచాయతీ కార్యదర్శి సుమన్,సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా సాధికారతపై కాంగ్రెస్ సర్కార్ ప్రత్యేక దృష్టి



**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక రుణ సహాయం...**

**-గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్..**

**గజ్వేల్ జూలై 10 (మన వార్త ప్రతినిధి జీ మురళి )**
మహిళా సాధికారకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. గురువారం కొడకండ్లలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించిన సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని క్రమంలో ప్రతి పథకాన్ని వారి పేరిటనే వర్తింపజేస్తున్నట్లు గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా ఆర్థిక రుణ సహాయం అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఏపిఎం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని 669 మహిళా సంఘాలకు రూ కోటి అరవై లక్షల వడ్డీ లేని రుణాలు మంజూరైనట్లు తెలిపారు. అలాగే రూ15 లక్షలు గోడౌన్ నిర్మాణానికి మంజూరి అయినది కాగా, రూ 11 లక్షలు మేకలు, పొటేల్లు, పెరటికోళ్ళ పెంపుకు కేటాయించినట్లు చెప్పారు. వీటితోపాటు మహిళా సంఘాలకు పెట్రోల్ పంపులు, ఆర్టిసి బస్ లు కేటాయిస్తుండగా,అర్థాంతరంగా మరణించిన మహిళా సభ్యులకు లోన్ భీమా రూపంలో రూ లక్షా 52 వేలు వారి సంఘం రుణ ఖాతాకి జమ అయినట్లు చెప్పారు. అమ్మ ఆదర్శ కమిటీలో విఓ అధ్యక్షురాలు ఛైర్మన్ గా ఉండి పాఠశాలలలో అవసరమైన మౌలిక సదుపాయాలు, వసతులు, మరమ్మత్తులు చక్కగా చేపట్టారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విధ్యార్థులకు యూనిఫామ్స్ మహిళా సంఘ సభ్యులతో కుట్టించి అదాయం వచ్చేట్లు చేసామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంజి యాదవ్, నేతలు నక్క రాములు గౌడ్, రమేశ్ గౌడ్, పంచాయతి సెక్రటరీ శ్రీకాంత్, సిసిలు క్రిష్ణలీల, పుష్పలత, నిర్మల, స్వామి, శ్రీనవాస్, నాగరాజు,విఓఏలు రేణుక, స్వప్న, శ్రీలత, రాధిక తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించగా, వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు.

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కలవకుంట్ల కవితని మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ సంక్షేమ సంఘం



**-జిల్లా ప్రధాన కార్యదర్శి. భూపతి శ్రీనివాసరావు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 10( మన వార్తా ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని. పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి. తెలంగాణ ముద్దుబిడ్డ. కెసిఆర్ గారాల పట్టి. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు. కల్వకుంట్ల కవిత గారికి. శుభాకాంక్షలు తెలియజేసిన. బీసీ నాయకులు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని. నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తి. మన భూపతి శ్రీనివాసరావు. 42 రిజర్వేషన్ల గురించి మీరు పోరాటం చేయాలని. కవిత గారిని కలిసి మాట్లాడటం జరిగింది. ఆమె ఏకీభవించి. రానున్న రోజుల్లో. మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని. బీసీలు ఐక్యంగా పోరాడాలని. ఆమె పిలుపునిచ్చారు. యొక్క కార్యక్రమంలో. టిఆర్ఎస్ పార్టీ మహిళానాయకురాలు. సింధు తపస్వి. వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళాశక్తి సంబరాలపై కళాజాత బృందం ప్రచారం



**శంకరపట్నం:జూలై10(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం కేశవపట్నంలో ఇందిరా మహిళాశక్తి సంబరాలపై వడ్లకొండ అనిల్ కళాజాత బృందం గురువారం మహిళలకు అవగాహన కల్పించారు.ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇస్తున్న వడ్డీ లేని రుణాలతో పాటు మహిళలకు ప్రమాద బీమా, కుట్టు మిషన్ కేంద్రాలు,సోలార్ ప్లాంట్స్,పెట్రోల్ పంపులు, ఆర్టీసీ బస్సులు,మార్కెట్ సెంటర్లు,15 సంవత్సరాల పైబడిన వారితో పాటు వృద్ధులను వికలాంగులను మహిళా సంఘాలలో చేర్చుటకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తున్న తరుణంలో వారిని సంఘ సభ్యులుగా చేర్పించడంపై ఇందిరామహిళా శక్తి ప్రత్యేక కృషి చేస్తుందని కళాజాత ప్రచార బృందం ప్రజలకు అవగాహన కల్పించారు.ఏపీఎం సుధాకర్ మాట్లాడుతూ,,మహిళా సంఘాల ఆధ్వర్యంలో వ్యాపారాలను ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిత్యం రుణాల రూపంలో అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళలు ఆ రుణాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా స్వయం సాధికారత సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీసీ లు సంపత్,రాజ్ కుమార్,వివిధ గ్రామాల మహిళా సంఘాల వీ,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కల్లు శాంపిల్స్ సేకరించిన ఎక్సైజ్,పోలీస్ అధికారులు



**చిన్న శంకరంపేట జూలై 10 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండల కేంద్రంతో పాటు, మండలంలోని పలు గ్రామాలలో ఎక్సైజ్ మరియు పోలీస్ సిబ్బంది కల్లు దుకాణాలను తనిఖీ చేశారు, కల్లు దుకణాలలో శాంపిల్స్ సేకరించారు, గురువారం రామయంపేట ఎక్సైజ్ సీఐ నరేందర్ రెడ్డి చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో కల్లు డిపోలను తనిఖీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన కల్లును అందించేందుకు గౌడ సంఘ సభ్యులు సహకరించాలని వారు కోరారు, కల్తీకల్లును విక్రయించినట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై విజయ్ సిద్ధార్థ, ఎక్సైజ్ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణాను అప్పుల పాలు చేసింది కేసీఆర్



**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం రోజు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు కలిసి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ కెసిఆర్ మిగులు బడ్జెట్ తో అధికారంలోకి వచ్చి 8 లక్షల కోట్ల అప్పు చేశారు. తెచ్చిన అప్పును సక్రమంగా వినియోగించుంటే రాష్ట్రం ఎప్పుడో అభివృద్ధి చెందేదన్నారు. ఆంధ్రా తెలంగాణ సెంటిమెంట్ ను మళ్ళీ తెర మీదకు తెచ్చే కుట్ర చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు అప్రమత్తతతో ఉండండి మళ్ళీ కుట్ర చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి.తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్య మంత్రి అయిన కేసీఆర్ మొదటి అపెక్స్ కమిటీ లోనే మనకు రావలసిన నీళ్లపై కొట్లాడుంటే ఈ సమస్య ఉండేది కాదన్నారు. కృష్ణా జిల్లాలో తెలంగాణకు రావలసిన 299 టీఎంసీలను 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ఎప్పుడు వాడుకోలేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత గత సంవత్సరం 280 టీఎంసీలను వాడుకున్నాము.కృష్ణా జలాల నదిపై కాంగ్రెస్ పార్టీ హయంలో ప్రాజెక్టులు ప్రారంభించారు. కావున కమిషన్ రావని గోదావరిపై కాలేశ్వరం కట్టడానికి పూనుకున్నాడు.కాలేశ్వరం ప్రాజెక్టు వలన ఉత్తర తెలంగాణకు తప్ప దక్షిణ తెలంగాణకు లాభం లేదు. కాంగ్రెస్ పార్టీ హయంలో సగం పూర్తయిన ఎస్ఎల్బీసీ , రంగారెడ్డి టన్నెల్ సు 6000 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే లక్షల ఎకరాలకు సాగునీరు అందుబాటులోకి వచ్చేదన్నారు.కేటీఆర్ నీవ్వు ఒక ఎమ్మెల్యేవి మాత్రమే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయి నిది కాదు. చాలెంజ్ చేయాలంటే ప్రతిపక్ష నాయకుడు అయిన కేసీఆర్ చేయాలి కానీ నువ్వు కాదు. నీకు దమ్ముంటే కేసీఆర్ దగ్గర నుంచి ప్రతిపక్ష హోదా తెచ్చుకొని చాలెంజ్ చేయి చూద్దాం. కెసిఆర్ 2 లక్షల కోట్లు ఖర్చు చేసి గోదావరికి జలాలు 948 టీఎంసీలు కాపాడకోలేకపోయాడని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట ఆర్ఓబి పనులను త్వరగా పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా జులై10(మనవార్త ప్రతినిధి):** కాజీపేట ఆర్ఓబి నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. గురువారం కాజిపేట ఫాతిమా నగర్ సమీపంలో కొనసాగుతున్న ఆర్ఓబి నిర్మాణ పనుల పురోగతిని అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఇప్పటివరకు పూర్తయిన ఆర్ఓబి నిర్మాణ పనులను,ఇంకా పూర్తి చేయాల్సిన పనులను గురించి ఆర్ అండ్ బి శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.72 మీటర్ల బోస్టింగ్ గడ్డర్స్ ఒకవైపు పూర్తయిందని,మరొకవైపు పనులు పురోగతిలో ఉన్నాయని ఈఈ సురేష్ బాబు కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఆర్ఓబి పనులను మరింత వేగవంతం చేయాలన్నారు.ఆర్ఓబి నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కాజీపేట తహసీల్దార్ భావు సింగ్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

